రాగం : తాళం : గానం :
రచన : కలగ కృష్ణమోహన్ సంగీతం : కె. రామాచారి

# 53. నీ కనుల

ప॥ నీ కనులలో నా మమత వెలిగేనా నీ మనసులో నా మనసు పలికేనా
నీ జతలో నా బ్రతుకే పరవశించేనా నీ జతలో నా బ్రతుకే పరిమళించేనా
॥ నీ కనుల ॥

ఆకుపచ్చని కోరికలతో ఇల్లు కడదాము - రమ్మని
ఆమనికి కబురంపి మనము ఎదురుచూదాము
మనసులొకటై ఒకరికొకరై మసలుకొందాము - మన
మమతవీటికి ప్రేమికులనే పిలుచుకొందాము
ప్రేమకాక వేరేదీ మనకు తెలియదులే
నిన్నుచూడక నాకేమో క్షణము గడవదులే ॥ నీ కనుల ॥
ఒకరితో ఒకరమై నీవు నేసూ
ఒకరిలో ఒకరమై ఇక ఇద్దరం ఒక్కరం
కొత్త మోజుల మధురక్షనముల తోరణం మనజీవితం
లేతమనసుల పూతపూసిన ప్రేమలే మరి శాశ్వతం - నా
మనికివై నువు తోడుంటే నే మనగలను - అది నా
మనసులో మాటే ఇంకేమి అనగలను ॥ నీ కనుల ॥